# సోషల్ మొబిలైజేషన్ పై శిక్షణ నమూనా

## నిర్వాహకులు: వాసన్

వాసన్

వాటర్‌షెడ్ సపోర్ట్ సర్వీసెస్ అండ్ యాక్టివిటీస్ నెట్‌వర్క్

12-13-452, వీధి నెం.1, తార్నాక, సికింద్రాబాదు- 500 017

ఫోన్: 27015295/27015296

వాసన్

# సోషల్ మొబిలైజేషన్ పై శిక్షణ

శిక్షణ నమూన:

**లక్ష్యం : డబ్ల్యు.డి.టి. లకు సామర్థ్యం పెంపుదల తద్వారా అభివృద్ధి కార్యక్రమాల ద్వారా గ్రామస్తులను పటిష్టపరచడం**

నేర్చుకొనే ఉద్దేశాలు:

1. గ్రామస్తులతో పరిచయ విధానం తెల్సుకుంటారు
2. గ్రూపు నిర్మాణ ప్రక్రియ గురించి తెల్సుకుంటారు
3. వాటర్‌షెడ్‌లో గ్రూపులు గురించి తెల్సుకుంటారు
4. గ్రూపు సభ్యుల బాధ్యతలు గురించి అవగాహన కల్గి వుంటారు
5. భాగస్వామ్యం, రకాలు గురించి పూర్తిగా తెల్సుకుంటారు

విషయాలు:

1. గ్రామస్తులతో పరిచయం - బిల్డింగ్ రాపోర్ట్ మరియు పార్టనర్‌షిప్
2. గ్రూపు బిల్డింగ్ ప్రక్రియ
3. సంఘం కాన్సెప్ట్
   - నాయకత్వం
   - లక్షణాలు
   - నియమాలు
   - డి.యం. నిర్ణయాధికారం
   - డైనమిక్, బిహేవియర్
4. వాటర్‌షెడ్‌లో గ్రూపులు గురించి
5. గ్రూపు సభ్యుల బాద్యతలు
6. భాగస్వామ్యం, రకాలు
7. సంఘం, సమాఖ్య

సెషన్ -1:

**విషయం** : పరిచయాలు, స్వాగతం

**సమయం** : 45 నిమిషాలు

**కావలిసిన మెటేరియల్** : 6 రకాలుగా గ్రూపులు చేయుటకు సొంతంగా ఆలోచన చేసి తయారు చేసుకోవాలి

**పద్ధతి** : 30 మంది సభ్యులు వుంటే 5 గ్రూపులుగా చేయాలి. ఒక్కొక్క గ్రూపులో 5 గురు చొప్పున ఉండాలి. గ్రూపులలో ఒక్కొక్కరు చెప్పవలసిన విషయాలు 1. వారి పేరు, కుటుంబం గురించి, అలవాట్లు, రీసెంట్‌గ చదివిన పుస్తకం గురించి, ఏ వ్యక్తి అంటే ఇష్టం ఎందుకు? అనే విషయాలు గురించి చిన్న గ్రూపులలో మాట్లాడుకొని ప్లీనరిలో

ఒక వ్యక్తి గురించి ఇంకొకరు పరిచయం చేయాలి. ఎవరు ఎవర్ని పరిచయం చేస్తారో చిన్న గ్రూపులలోనే నిర్ణయించు కోవాలి.

**ఫెసిలిటేటర్‌కి సూచనలు:**

1. పరిచయాలు అనంతరం ఈ విధానం ఎలా వుంది అని రివ్యూ చేయాలి
2. సాధ్యమైనంతవరకు అందరూ అభిప్రాయాలు చెప్పేటట్లు సమయంలోపు పూర్తి అయ్యేలా

సెషన్ -2:

**విషయం** : బిల్డింగ్ రాపోర్ట్

**సమయం** : 2 గంటలు

**కావలిసిన మెటేరియల్** : బ్రౌన్ షీట్స్, మార్కర్లు,

**పద్ధతి** : చిన్న గ్రూపుల చర్చ

**వివరణ** : ఫెసిలిటేటర్ సభ్యులను గ్రూపులుగా విభజించి వారికి బిల్డింగ్ రాపోర్ట్ పై రెండు ప్రశ్నలు ఇవ్వాలి

1. గ్రామస్తులతో సత్సంబందాలు ఏవిధంగా పెంచుకుంటారు?
2. ప్రజలను సమీకృతం చేయడం, చైతన్యం ఏవిదంగా పెంపొందించాలి? చిన్న గ్రూపులలో చర్చించి ప్రేజెంట్ చేయమనాలి. అనంతరం ఫెసిలిటేటర్ ఇన్‌పుట్స్ ఇవ్వాలి

**ఫెసిలిటేటర్ సభ్యులకు చెప్పవలసిన విషయాలు:**

గ్రామస్తులతో పరిచయ విధానంపై కొన్ని సూత్రాలు:

1. గ్రామం అంతా ఒక రౌండు ఎటువంటి టెన్షన్లు లేకుండా తిరగాలి
2. గ్రామంలోని ప్రతి వర్గంతో ఎక్కువ సమయం గడపాలి, మార్చిమార్చి చర్చలు జరపాలి.
3. భూమిలేని వారితో, ఎస్.సి., ఎస్.టి. ఇళ్ళను సందర్శించాలి.
4. కాళీ సమయంలో గ్రామంలోని యువతి యువకులతో స్నేహ సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలి
5. గ్రామంలో పెద్దవారిని పరిచయం చేసుకోవాలి
6. గ్రామంలోని నాయకులు, పెద్దవారితో పర్సనల్ రిలేషనల్ షిప్ బిల్డి చేసుకోవాలి
7. మహిళలు (పెద్దవారు ప్రత్యేకంగా) సమస్యలు తెల్సుకొని వారితో ఆ విషయాలపై చర్చించాలి
8. గ్రామంలోని సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలి
9. గ్రామంలోని అనుభవం వున్న స్త్రీల ద్వారా అక్కడి గ్రూపులను పరిచయం చేసుకోవాలి
10. కుటుంబ కార్యక్రమాలు ఉదా:- కష్టాలలో, పనులలో వారికి సలహాలు ఇవ్వడం, కలిసి పని చేయడం, సహాయ పడటం చేయాలి.
11. గ్రామంలోని యువతి, యువకులలో సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంబించాలి
12. గ్రామంలో పాఠశాలలను సందర్శిస్తూ అక్కడి ఉపాధ్యాయాలు, పిల్లలతో పరిచయం పెంచుకొని కొన్ని కార్యక్రమాలు ప్రారంబించాలి. ఉదా: లిటరసీ క్లాసెస్, శ్రమదానం, బడికి వెళ్ళి మానివేసిన వారిని బడిలో చేర్పడం లాంటి కార్యక్రమాలు

    ముఖ్యంగా అవేర్‌నెస్ అనేది 3 అబ్జెక్టివ్ ఇన్‌వాల్వ్ అయి వుంటారు

1. బిల్డింగ్ ఇన్ఫరమేటర్ (నాలెడ్జ్)
2. బిల్డింగ్ ఐడియాస్, ఫీలింగ్ , ఎట్యుడ్
3. బిల్డింగ్ రీడీండ్‌నెస్ ఫర్ కలెక్టివ్ యాక్షన్

ముఖ్యమైన ప్రశ్నలు:

1. గ్రామస్తులతో సరి అయిన సంబంధాలు ఎలా పెంచుకోవాలి?
2. ప్రజలలో అవేర్‌నెస్ ఎలా తేవాలి

ఫెసిలిటేటర్‌కి సూచనలు:

1. గ్రూపు చర్చలలో అందరూ పాల్గొంటున్నారా లేదా చూడాలి
2. గ్రూపు చర్చలలో ఉద్దేశం భాగస్వామ్యం పద్దతిలో సాధించేలా లేదా గమనించడం
3. ప్రజెంటేషన్స్ అనంతరం రివ్యూ చేయాలి.

సెషన్ -3:

| | |
|---|---|
| విషయం | : సంఘం - లక్షణాలు, నాయకత్వం, నిర్ణయాధికారం, డైనమిక్ బిహేవియర్ |
| సమయం | : 3 గంటలు |
| కావలిసిన మెటేరియల్ | : బ్రౌన్ షీట్స్, మార్కర్లు, లీడర్‌షిప్ ఎక్సర్‌సైజు గురించి చేసేదానికి అక్కడ దొరికే అన్ని వనరులు ఉపయోగించవచ్చుఉదా: రాళ్ళు, పూలు ,చెట్లు |
| పద్ధతి | : బ్రెయిన్ స్టోమింగ్, గ్రూపు చర్చ, లీడర్‌షిప్ ఎక్సర్‌సైజ్ |
| వివరణ | : గ్రూపు సభ్యులను బ్రెయిన్ స్టోమింగ్ పద్దతి ఉపయోగించే సంఘం అంటేఏమిటి? అని ప్రశ్నించి సభ్యుల అభిప్రాయాలను తెల్సుకోవాలి. తరువాత కొన్ని పోస్టర్స్ చూపిస్తూ సంఘం గురించి వివరించాలి. |
| | : సంఘంలోని నాయకత్వం గురించి తెలియచేయడానికి ఒక ఎక్సర్‌సైజ్‌ని పరిచయం చేయాలి. |

వివరణ

- గ్రూపు సభ్యులను 3 గ్రూపులుగా విభజించారు. దీనికి ముందు 3గ్గురు సభ్యులను ముందుగా ఎన్నుకొని మిగిలిన సభ్యులకు తెలియకుండా వారికి ఎక్సర్‌సైజ్ గురించి ముందు చెప్పాలి. ముగ్గురిలోని ఒకరు ప్రజాస్వామ్య నాయకత్వ గ్రూపుకి నాయకుడు/రాలుగా, రెండవ వ్యక్తి సోమరి నాయకత్వ గ్రూపుకిలీడర్‌గా మూడవ వ్యక్తి దౌర్జన్యా నాయకత్వ గ్రూపుకి లీడర్‌గా యాక్ట్ చేయలి అని చెప్పాలి
- ప్రజాస్వామ్య నాయకురాలు/ డు సభ్యులతో కలిసి మెలిసి పని చేయాలని
- సోమరి నాయకత్వ లీడర్ గ్రూపు సభ్యులను పట్టించుకోకుండా వుండాలని
- దౌర్జన్య నాయకత్వ లీడర్ సభ్యులపై దౌర్జన్యం చేస్తూ లీడర్ చెప్పినట్లే వినేటట్లు చేయమని చెప్పాలి
- మూడు గ్రూపులకు మూడు చోట్ల ఖాళీస్థలం చూపించి ఒక గ్రూపు ఇంకొక గ్రూపుకే కనబడుకుండా వుండాలి. అక్కడ దొరికే వనరులతో 3 గ్రామాలు తయారు చేయమని చెప్పాలి. వీరికి 45నిమిషాలుసమయం కేటాయించాలి. సమయం అయిపోయిన తరువాత ఒక గ్రూపు ఇంకొక గ్రూపుకి వెళ్ళి చూడమని చెప్పాలి. అలా 3 గ్రూపులు చేసినది చూసిన తరువాత అందరిని కూర్చొబెట్టి రివ్యూ

మొదలు పెట్టాలి.

రివ్యూ చేయు పద్ధతి:

1. మొదటగా అందరిని అడుగుతూ మూడింటిలో ఏ గ్రామానికి ఫస్ట్ మార్కు, సెకెండ్ మార్కు, థర్డ్ మార్క్ అడిగి మార్కులు వేయాలి. మార్కులు వేసేటప్పుడు ఫెసిలిటేటర్ సభ్యులందరిని స్వార్థం లేకుండా చెప్పమని చెప్పాలి
2. తక్కువ మార్కులు వచ్చిన నాయకత్వం దగ్గర నుండి రివ్యూ చేయాలి. రివ్యూ అయిన తరువాత 10నిమిషాలు బ్రేక్ ఇవ్వాలి. సభ్యులందరు 3 గ్రూపుల ఫీలింగ్స్ నుండి బయటకి వచ్చిన తరువాత 3 రకాల నాయకత్వాలుగురించి చెప్పాలి. అవి:
   1. ప్రజాస్వామ్య నాయకత్వం, 2. సోమరి నాయకత్వం, 3. దౌర్జన్య నాయకత్వం

## నిర్ణయాధికారం:

నిర్ణయాలు తీసుకొనే విధానానికి ఒక ఎక్సర్‌సైజు పరిచయం చేయాలి.

ఎక్సర్‌సైజ్: గ్రూపు సభ్యులలో అన్ని రకాల స్వభావాల వారిని ఒక 10 నుండి 12 మందిని ఎన్నుకొని వారిని రౌండుగా కూర్చోమని చెప్పాలి. తరువాత వారికి ఒక టాస్క్ ఇవ్వాలి. అది ఒక సంస్థలో 25 మంది సిబ్బంది పనిచేస్తున్నారు వారిలో 5 గురు మంచి సాంకేతిక నైపుణ్యం కల్గినవారు, 5 గురు మహిళా సిబ్బంది, 5 గురు సంస్థ అధినేతకు దగ్గర బంధువులు, 5 గురు అంగవైకల్యం కల్గినవారు, 5 మంది ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరచుకొని బాగా మొదటినుండి పనిచేస్తూ మంచి అనుభవం కల్గినవారు. అనుకోని విధంగా సంస్థకు ఫండింగ్ ఆగిపోయింది. 15 మందిసిబ్బందికే? జీతాలు ఇవ్వడానికి అవకాశం వుంది. అందువల్ల 10 మందిని సంస్థనుండి తీసివేయాలి. దీనిపై నిర్ణయం చేయడానికి 15 నిమిషాలు సమయం కేటాయించాలి.

- మిగిలిన సభ్యులను వారు ఏమి చేస్తున్నారో గమనించమని చెప్పాలి. 15 నిమిషాలు అయిన తరువాత రివ్యూ చేయాలి.
- 1. ఇచ్చిన సమయంలోపు నిర్ణయం చేశారా లేదా?
  2. తీసుకున్న నిర్ణయం ఏ విధంగా వుంది?
  3. చర్చలలో అందరూ పాల్గొన్నారా లేదా ఇలాంటి ప్రశ్నలు దృష్టిలో పెట్టుకోవాలి.
- ఫెసిలిటేటర్ నిర్ణయాలు తీసుకొనే విధానం గురించి చెప్పాలి.

## నిర్ణయాధికార విధానం - రకాలు

అన్ని గ్రూపులు నిర్ణయాలు చేస్తుంటాయి. నిర్ణయాల ఫలితాలు అవి చేసిన పద్ధతిమీద ఆధారపడిన ఉంటాయి. ముఖ్యంగా నిర్ణయము చేసిన పద్ధతి ఒక గ్రూపు ఆ నిర్ణయము అమలు చేసేటపుడు దాని ఫలితం కనిపిస్తుంది. అంతేగాక నిర్ణయం చేసిన పద్ధతి ఆ గ్రూపు యొక్క పనిని ప్రభావితం చేయగలదు.

చేసిన నిర్ణయం అమలు చేయకపోతే ఉపయోగం లేదు అందుచేత నిర్ణయాలు అమలు చేయడం అనేది ముఖ్యాంశము.

ఏదైనా నిర్ణయాన్ని ఎవరైతే అమలు పరచవలసి ఉంటుందో వారే ఆ నిర్ణయాన్ని గనుక చేసినట్లయితే ఆ నిర్ణయము విజయవంతంగా అమలు చేయబడుతుంది. కాబట్టి నిర్ణయం చేసే పద్ధతిలో అమలు పరిచే వారిక అంగీకారముండాలనేది తప్పక గుర్తించవలసిన అంశము. నిర్ణయాలు చేసేటప్పుడు గ్రూపులోని సభ్యులు పాల్గొన్నట్లయితే ఆ చేసే నిర్ణయాలకు వారి ఒప్పుదల శాతం ఎక్కువగా ఉంటుంది.

## గ్రూపులలో నిర్ణయాలు జరిగే పద్ధతులు:

దిప్లాప్:

ఈ పద్ధతిలో ఎవ్వరినీ అడగకుండా గ్రూపంతటికీ సంబంధించి ఠకీమని నిర్ణయం చేయడం, ఉదా: మనిమిపుడు పరిచయాలు చేసుకుంటున్నాము. (ఇందులో గ్రూపును ప్రక్కకు త్రోసి నిర్ణయం చేయుట)

**స్వయం అధికారం:**

ఇందులో ఒకరు తమంతట తామే గ్రూపు తరపున అధికారం తీసికొని నిర్ణయం చేయడం

ఉదా: ఇపుడు మన గురించి మనం మాట్లాడుకోవాలి.

నేను.....................................................( ఒకరే నిర్ణయం చేయడం)

**ఇద్దరు నిర్ణయం చేయడం:**

ఉదా: ఒకరు మనము మన సంస్థల గురించి మాట్లాడితే బాగుంటుంది

రెండవవారు: అవును అది చాలా మంచి ఆలోచన అలాగే చేద్దాం.

పై విధంగా ఏ ఇద్దరో గ్రూపు ప్రమేయం లేకుండా నిర్ణయించడము

**మైనారిటీ నిర్ణయం:**

ఏ కొంతమంది అందరినీ "మీకేమైనా ఈ నిర్ణయం పట్ల అభ్యంతరముందా" అని కాని లేదా మేమందరము దీనికి అంగీకరిస్తున్నాం అంటూ అందరి తరపునా నిర్ణయం చేయడం.

**వోటింగ్ ద్వారా నిర్ణయం చేయడం:**

మెజారిటి ప్రకారం నిర్ణయం చేయడం

అంగీకార పూర్వక నిర్ణయం:

ఇందులో అందరూ కలిసి ఏకగ్రీవంగా కాకాపోయినా అందరి అభిప్రాయాలు తెలిసికొని అందరూ వీలైనంతవరకూ అంగీకరించిన పిదప నిర్ణయం చేయడం

ఒక గ్రూపుపై పద్ధతులన్నింటిని కూడా నిర్ణయాలు చేసేటపుడు ఉపయోగించవ్చును. కాని వాటి గురించి తెలిసి నిర్ణయం చేయడం మంచిది. ఒక విపత్కర పరిస్థితిలో సత్వర చర్యలు చేపట్టుటలకు ఒక వ్యక్తి చేసే నిర్ణయాలు ఉపయోగపడతాయి. అదే విధంగా దీర్ఘకాల ప్రణాళికలు, కార్యక్రమాల గురించి నిర్ణయాలు చేసేటపుడు అందరి అంగీకార యోగ్యమైన నిర్ణయాలు చేయడం ప్రయోజనకరం

ఏ గ్రూపైనా ఏ పద్ధతిలో నిర్ణయం చేయాలి అనేది ముఖ్యంగా అది ఎటువంటి నిర్ణయం అనే దానిపై ఆధారపడి ఉంటుంది.

## నాయకత్వం:

ఇతరులకు మార్గాన్ని చూపించి నడిపించగలిగేవారిని సాధారణంగా నాయకులు అంటుంటాము. కాని ఇక్కడ "నాయకత్వము'2 అనేదాన్ని చిన్న గ్రూపులలో ఒక విధానముగా చూడబడుతోంది. ఇది వ్యక్తుల, వ్యక్తిత్వాల మీద ఆధారితమైన నాయకత్వాలకు భిన్నమైనది. చరిత్రలో నాయకులనేవాళ్ళు జన్మత: కొన్ని ప్రత్యేక లక్షణాలతో పుడతారని మనం భావిస్తుంటాము.

కాని చిన్న గ్రూపులలో నాయకత్వమనేది ఒక వ్యక్తికి పరిమితమైనదిగా చూడడానికి వీలుపడదు. చిన్న గ్రూపులలో నాయకత్వ విధులు వివిధ వ్యక్తులచే నిర్వహించబడుతూంటాయి. గ్రూపులో ఒక వ్యక్తి లక్ష్యసాధనకు కావలసిన నాయకత్వమందిస్తూండవచ్చు, ఇంకొక వ్యక్తి ఆ లక్ష్యసాధనకు అవసరమయిన గ్రూపును నిర్వహించే నాయకత్వాన్నందిస్తూండవచ్చు. ఈ విధంగా ఒక గ్రూపులో వివిధ రకాలైన నాయకత్వ విధులను వివిధ వ్యక్తులు వివిధ సమాయాల్లో నిర్వహిస్తూండటము గమనించవచ్చును.

కొన్నిసార్లు చిన్న గ్రూపులలో నిర్ణయించబడిన నాయకులుంటారు. (ఛైర్మన్, సెక్రటరీ వగైరా) వీరిని ఆ గ్రూపు సభ్యులు కాని లేదా బయటి అధికారులు కాని నిర్ణయించి ఉంటారు. ( పై అధికారి, లేదా ట్రైయినర్ వగైరా) ఇటువంటి సందర్భాలలో కూడా నిర్ణయించబడిన నాయకుడు కాకుండా కొందరు ఇతరులు కూడా నాయకత్వ విధులను నిర్వర్తిస్తూంటారు. కొన్నిసార్లు నిర్ణయించబడిన నాయకుల అసమర్ధత వలన ఇతరులు నాయకులవుతూ ఉంటారు. నాయకత్వానికి పోటీ అనేది ముఖ్యంగా నిర్ణయించబడిన నాయకుడున్నా గ్రూపులో స్పష్టంగా కనబడుతుంది. ఈ పోటీ అనేది ఏ విధంగా ఎవరెవరి మధ్య మొదలవుతుంది ఏవిధంగా పరిష్కరించబడుతుంది అనేది పరిశీలించటము చాలా ఉత్సాహంగా ఉంటుంది.

ఒక గ్రూపుకు నాయకత్వమనేది ఒక కీలకమైన అంశం. ఆ గ్రూపు లక్ష్య సాధనకు నాయకత్వమనేది తప్పని సరి అవసరం. కాని ఆ గ్రూపుకు ఒక నిర్దేశిత మార్గం, అందరికి ఉత్సాహము ఉత్ప్రేరణ కల్పించగలగడమనేది నాయకత్వ అతి కీలమకమైన బాధ్యత.

## నాయకత్వాన్ని ఈ క్రింది రకంగా కొంతవరకు వర్గీకరించవచ్చును

1. నిరంకుశాధికారము 2. ప్రజాస్వామ్యాధికారము మరియు 3. స్వేచ్ఛాయుతాధికారము

నిరంకుశాధికారంలో సభ్యుల అభిప్రాయాలకు, అవసరాలకు ఏమాత్రం విలువ లేకుండా నాయకత్వము బలవంతంగా నిర్ణయాలను వారిపై రుద్దడం, అదే విధంగా స్వేచ్ఛాయుత నాయకత్వ పద్ధతిలో నాయకులు తమ నాయకత్వాన్ని బాధ&యతలను నిర్వర్తించరు. నిర్ణయించబడిన నాయకులు నాయకత్వ బాధ్యతల నుండి తప్పు కుంటుంటారు.

ప్రజాస్వామ్య బద్ధ నాయకత్వంలో నాయకులు సభ్యులందరూ పాల్గొనేలా చేస్తారు. నిరంకుశాధికార నాయకత్వము, ప్రజాస్వామ్యాధికార నాయకత్వము ఇవి రెండు గ్రూపులు పనిచేయడానికి అవసరమైనవే. కాని ఈ నాయకత్వ పద్ధతులు ఉపయోగించేటపుడు అవసరమైనంత సరళతరం చేసుకోగలిగితే గ్రూపు ఎక్కువ కాలం పనిచేయగలుగుతుంది.

## గ్రూపు డైనమిక్స్, బిహేవియర్:

చార్ట్స్ చూపిస్తూ గ్రూపులలో ఎలాంటి స్వభావం వున్న వ్యక్తులు వుంటారు చర్చించాలి.

- గ్రూపులు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా ఎలాంటి సమస్యలు వున్నాయి. ఎలా పరిష్కరించారు కొన్ని కేస్ స్టడీలు ద్వారా, కొన్ని ఉదాహరణల ద్వారా చెప్పాలి.
- గ్రూపుకు వుండవలసిన లక్షణాలు గురించి చర్చించాలి.

ముఖ్యమైన ప్రశ్నలు:

1. నాయకత్వం అంటే ఏమిటి? ఎన్ని రకాలు
2. నిర్ణయాలు తీసుకొనే విధానం ఎలా?
3. గ్రూపులకు కట్టుబాట్లు, అవసరమా?

సెషన్ -4:

విషయం : వాటర్‌షెడ్‌లో గ్రూపులు

సమయం : 2 గంటలు

కావలిసిన మెటేరియల్ : నందిపేట కేస్ స్టడీ, చార్టులు, స్కెచ్ పెన్నులు ( వివిధ రంగులు) థర్మాకోల్,

జిగురు మొదలగునవి

వివరణ : సభ్యులను 3 లేక 4 గ్రూపులుగా విభజించాలి. ప్రతి గ్రూపుకు సభ్యులకు నందిపేట కథని ఇచ్చే అందులోని విషయాలను చర్చించి వాటికి బొమ్మలతో దృశ్యరూపం ఇవ్వమని ప్రతిబృందాన్ని కోరాలి. తద్వారా గ్రామంలో వనరులు, సమస్యలు, పరిస్థితులపై అవగాహన కల్గుతుంది.

ముఖ్యమైన ప్రశ్నలు:

1. **వాటర్‌షెడ్‌లో ఏ వనరులున్నాయి? ఏ వనరులపై ఎవరు ఆధారపడ్డారు?**
2. **వినియోగదారుల బృందాలు / స్వయం సహాయక బృందాలు అంటే?**
3. **వాటర్‌షెడ్ స్థాయిలో ఏవిధమైన సంస్థాగత ఏర్పాట్లు వుంటాయి?**

జవాబులు:

1. భూమి, అడవి, నీరు, పశువులు, మనుషులు వాటర్‌షెడ్‌లో వనరులు
2. ఈ వనరులపై ప్రత్యక్షంగా ఆధారపడ్డవారిలో ఏర్పాటైన బృందాలను వినియోగదారుల బృందాలని, పరోక్షంగా ఆధారపడ్డవారిని స్వయం సహాయక బృందాలని అంటారు.
3. ఎస్.హెచ్.జి.లు, యు.జి.లు ప్రతినిధులు, గ్రామ పంచాయితి ప్రతినిధి, డబ్ల్యు.డి.టి ప్రతినిధులతో కలిసి వాటర్‌షెడ్ కమిటి ఏర్పాటవుతుంది. అన్ని గ్రూపుల సర్వ సభ్యులతో కూడిన సంఘంలు వాటర్‌షెడ్ అసోసియేషన్ అని పిలవలబడుతుంది.

ఫెసిలిటేటర్‌కి సూచనలు:

1. చర్చలలో గ్రూపుల నిర్వచనాలపై వివాదం జరిగే అవకాశం వుంది. ఓపికతో చర్చలకు సారధ్యం వహించాలి.
2. వాదోపవాదాలను జాగ్రత్తగా విశ్లేషించారు.

సెషన్ -5:

విషయం : **ఎస్.హెచ్.జి, యు.జి., డబ్ల్యు.డి.టి. కమిటి, వాటర్‌షెడ్ అసోసియేషన్ ల బాధ్యతలు**

సమయం : 1.30 నిమిషాలు

కావలిసిన మెటీరియల్ : బ్రౌన్ షీట్లు, మార్కర్లు

వివరణ : గ్రూపు 5 చిన్న గ్రూపులుగా విభజించి ఒకొక్క గ్రూపుకు ఒకొక్కరి బాధ్యతలు గురించి చర్చించి ప్రజెంట్ చేయమని చెప్పాలి

ఫెసిలిటేటర్ ప్రేజెంటేషన్ అయిన తరువాత సమీకరణ చేసి బాధ్యతల గురించి పూర్తిగా వివరించాలి.

## బాధ్యతలు

**స్వయం సహాయక గ్రూపులు:**

1. స్వయం సహాయక గ్రూపుల సమావేశము కనీసం నెలకొకసారి జరపాలి.
2. జమా ఖర్చుల లెక్కలు ఎప్పటికప్పుడు రాస్తూ ఉండాలి.
3. ఇచ్చిన రుణాలలో ఇంచుమించు 80 శాతం కాలపరిమితి లోపే వసూలు చేసుకుంటూ వుండాలి.
4. ఆర్థిక వనరులలో ఇంచుమించు50 శాతము సభ్యుల ద్వారా సమకూర్చుకుని వ్యాపారం నిర్వహించుకోవాలి.

5. స్వయం సహాయక కార్యక్రమాలు చేపట్టి నిర్వహించుకోవాలి.
6. వాటర్‌షెడ్ కమిటి సమావేశములో పాల్గొన్న సభ్యులు ఆ నిర్ణయాలను మిగిలిన సభ్యులకు తెలియ చేయాలి.
7. స్వయం సహాయక గ్రూపులు చేయు పనులు వారు ఎదుర్కొన్న సమస్యలన్నింటిని వాటర్‌షెడ్ కమిటీలోచర్చించాలి.
8. వాటర్‌షెడ్ కార్యాచరణ ప్రణాళిక తయారీలో ఎస్.హెచ్.జి లు పాల్గొని తాము చేయు కార్యక్రమాలు పొందుపరచగలగాలి.
9. వాటర్‌షెడ్‌లో రివాల్వింగ్ ఫండ్‌ను ఎస్.హెచ్.జిల ఉపయోగించుకోవచ్చు. దానిని అందరి మధ్య రివాల్వ్అయ్యేటట్లు చూడవలసిన బాధ్యత ఎస్.హెచ్.జి లది:

**వినియోగదారుల బృందాలు:**

1. వాటర్‌షెడ్ ప్రజలలో ఇంచుమించు 50 శాతం కనీసం ఒక వినియోగదారుల బృందంలో సభ్యత్వం కలిగి ఉండాలి.
2. వాటర్‌షెడ్ పనులు, కార్యక్రమాలలో ఇంచుమించు 80 శాతం సంబంధిత వినియోగదారుల బృందాలు స్వయంగా అమలు చేసి ఉండాలి.
3. నెలకు కనీసం ఒకసారి క్రమ తప్పకుండా సమావేశం అవుతూ, సభ్యుల ఏకాభిప్రాయం ద్వారా నిర్ణయాలు తీసుకుంటూ ఉండాలి.
4. తమకు సంబంధించిన పనులకు అయిన ఖర్చులలో నిర్దేశిత సూత్రాల ప్రకారం చెల్లించాల్సిన వాటాను నగదు రూపంలో కాని శ్రమ, వస్తు రూపంలో కాని ఐచ్ఛికంగా ఇంచుమించు 80 శాతం సభ్యులు ఇచ్చి ఉండాలి.

**వాటర్‌షెడ్ కమిటీ :**

1. వాటర్‌షెడ్ నందలి రోజువారిగా నిర్వహింపడు కార్యక్రమాలు పర్యవేక్షించుట.
2. అసోసియేషన్ సమావేశంలో సూచింపబడు నిధులు, బాధ్యతలు తప్పనిసరిగా పాటించుట
3. వాటర్‌షెడ్ అసోసియేషన్ కమిటి సమావేశములు నిర్వహించి తీర్మానములు అమలు పరచుట
4. వినియోగదారుల బృందాలకు కార్యచరణ ప్రణాళిక తయారీలో సహాయ సహకారాలుఅందించుట
5. వాటర్‌షెడ్ అసోసియేషన్ కమిటి లెక్కల రికార్డు తయారు చేయుట
6. జమా ఖర్చులు వ్రాసి సంబంధింత లెక్కలను వాటర్‌షెడ్ అసోసియేషన్ ఆమోదం కోసం తెలియ చేయడం
7. స్వయం సహాయక సంఘాల వినియోగదారుల సంఘాల లెక్కల తయారీలో సహాయపడుట మరియు తనిఖీ చేయుట
8. గ్రూపుల నుంచి లబ్దిదారుల నుంచి వచ్చిన కార్యచరణ ప్రణాళికల్నింటిని సమకూర్చుట
9. వాటర్‌షెడ్‌లో పూర్తియిన పనులను తనిఖీ చేయవలయును.
10. రైతుల వద్దనుండి వారి వాటాను వసూలు అయ్యేటట్లు చూడడం
11. కార్యక్రమాన్ని అమలు చేస్తూ మరియు ప్రగతిని సమీక్షించుట

**వాటర్‌షెడ్ అసోసియేషన్ :**

1. వాటర్‌షెడ్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ ఆఫ్ సొసైటీస్ యాక్ట్ కింద రిజిష్టర్ చేయించాలి.
2. నియమావళి మరియు పాటించు పద్ధతులు ఏర్పరచుట

3. అన్ని బృందాలు, వాటర్‌షెడ్ ప్రజల అసోసియేషన్ సమావేశమునందు పాల్గొనునట్లు చూచుట
4. అసోసియేషన్ సమావేశము కనీసము 6 నెలల కొకసారి జరుపుట
5. తీర్మానములు అవసరమున్న వరకు తీసుకొనుట, ప్రణాళిక తయారీలో కమిటీ, గ్రూపులకు సహాయపడుట
6. కమిటీచే తయారు చేయబడు వాటర్‌షెడ్ అభివృద్ధి ప్రణాళికను ఆమోదించి సమర్పించుట
7. అభివృద్ధి ప్రణాళిక తయారీలో పరిష్కారము కాని తగాదాలను విచారించి తగు నిర్ణయాలు తీసుకొనుట
8. వాటర్‌షెడ్‌లోని జమా ఖర్చు పద్ధతులను ఆమోదించుట
9. అభివృద్ధి నిధిని ఏర్పాటు చేయుట దానిని అభివృద్ధి పరచుట
10. ప్రాజెక్టు పూర్తయిన తదుపరి పనులు పరిరక్షణ మరియు ఆస్తులను కాపాడుట

**డబ్ల్యు.డి.టి.లు:**

1. స్వయం సహాయక సంఘాలు, వినియోగదారుల బృందాలు వాటర్‌షెడ్‌అసోసియేషన్ మధ్య సమన్వయ కర్తగా వ్యవహరించడం.
2. గ్రూపుల వారీగా వివరాలు అందరికీ తెలియ చేయడం
3. ప్రతి గ్రూపులోనూ, ఆ గ్రూపు యొక్క మొత్తం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం
4. వినియోగదారుల బృందాలకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయడంలో సహాయపడటం
5. అసోసియేషన్ ఆమోదించిన ప్రణాళికను డిపిఎపి కి సమర్పించడంలో చురుకైన పాత్ర తీసుకోవడం
6. స్వయం సహాయక బృందాలను సమావేశపరచి వారి సమస్యలువారే చర్చించుకుని పరిష్కరించుకొనేటట్లు చేయడం పొదుపు ప్రోత్సాహించడం
7. డ్వాక్రా గ్రూపులను బలోపేతంగా చేయడం
8. మహిళలకు, భూమి లేని వారికి ఎస్.సి. మరియు ఎస్.టి లకు సహాయం అందేలా చూడడం
9. అన్నిసమావేశాలలో అందరు సభ్యులు పాల్గొనేలా చర్యలు తీసుకోవడం
10. కార్యాచరణ ప్రణాళిక ప్రకారంగా పనులు అమలు జరిగేలా చేయడం
11. వాటర్‌షెడ్ పనులు, కొలతలు, లెక్కలు, తనిఖీ చేయడం
12. వారంతర ప్రగతి రిపోర్టును పి.ఐ.ఏ. కి సమర్పించడం

**ముఖ్యమైన ప్రశ్నలు:**

1. **ప్రతి ఒక్కరికి బాధ్యతలు అవసరమా?**
2. **బాధ్యతలు లేకపోతే కల్గే నష్టం ఏమిటి?**

## సెషన్ 6

అ. ఉద్దేశం:

1. భాగస్వామ్య సిద్ధాంతం, స్థాయిల పై అవగాహన పెంపొందించటం
2. భాగస్వామ్యం ఉన్న కార్యక్రమాలకు, లేని కార్యక్రమాలకు గల తేడాలపై అవగాహన కల్గించడం

ఆ. పద్ధతి: కార్డులపై నిర్వచనం రాయడం, గ్రూపులలో కేస్ స్టడీలను చదివి విశ్లేషించడం

ఇ. వివరణ:

భాగస్వామ్యం అంటే ఏమిటి అన్ని ప్రశ్నకు ప్రతి వ్యక్తి ఒక వ్యాఖ్య /వ్యాఖ్యనం / నిర్వచనం ఒక కార్డుపై రాసి ఫెసిలిటేటర్‌కి ఇవ్వాలి. ఫెసిలిటేటర్ వాటిని అందరికీ కనబడే విధంగా ఒక గోడపై అతికించాలి. ఆ తర్వాత, సభ్యులను నాలుగు గ్రూపులుగా విభజించి ఒక్కొక్కరికి ఒక కేస్ స్టడీ ఇవ్వాలి. వారు ఆ కేస్ స్టడీని గ్రూపులో చదివి, చర్చించిదానికి సంబంధించిన ప్రశ్నలకు జవాబులు రాయాలి. చర్చ తర్వాత, ఫెసిలిటేటర్ ఆ ప్రశ్నలను బోర్డుపై నిలువుగా ఒక దానికింద ఒకటి రాయాలి. కేస్ స్టడీ వారీగా ప్రశ్నలకు ఎదురుగా జవాబులు రాయాలి. ఈ విధంగా ఒక మ్యాట్రిక్స్ తయారవుతుంది. ప్రతి ప్రశ్నకూ వచ్చే జవాబులలో మార్పులను విశ్లేషించమని ఫెసిలిటేటర్ శిక్షణార్థులను ప్రోత్సహించాలి. వారి విశ్లేషణను ఒక పద్ధతి ప్రకారం క్రోడీకరించి 'భాగస్వామ్యం' ఉన్న, లేని కార్యక్రమాలల్లో ఎలాంటి తేడాలు ఉంటాయో, ఏ విషయాలలో ఎలాంటి తేడాలు వస్తున్నాయో, ఏది ముఖ్యమయిన విషయమో, ఎందుకో చర్చించాలి. ఈ చర్చల అనంతరం శిక్షణార్థులు వ్రాసిన నిర్వచననాలను చదవాలి.

ఈ నిర్వచనాలకు కేస్ స్టడీలో చర్చలకు గల తేడాలను విశ్లేషించాలి. ఈ చర్చ అనంతరం భాగస్వామ్య స్థాయిలకు సంబంధించి ఒక వివరణ ఇవ్వాలి.

ఈ. కావలసిన వస్తువులు: కార్డులు, స్కెచ్ పెన్నులు, టేప్‌లు, కేస్ స్టడీ జిరాక్సులు, స్లైడ్ ప్రొజెక్టర్

ఉ. ముఖ్య ప్రశ్నలు:

1. భాగస్వామ్యం అంటే ఏమిటి?
2. ఎవరు ఉద్దేశాలని నిర్ణయిస్తారు

ఊ. జవాబులు:

1. బలహీనులు - వనరులపై, మరియు వనరులను నియంత్రించే వ్యవస్థలపై అధికారాన్ని పొందగలిగే ప్రక్రియనే భాగస్వామ్యం అంటారు.

ఎ. సమయం: 1 గంట 30 నిమిషాలు

ఏ. ఫెసిలిటేటర్‌కి సూచనలు:

1. భాగస్వామ్య సిద్ధాంతాలకి సంబంధించిన సైద్ధాంతిక అవగాహనపై తగిన పుస్తకాలను చదవాలి.
2. దైనందిన జీవనం నుంచి, శిక్షణార్థులకు పరిచయమైన కార్యక్రమాల నుంచి ఉదాహరణలతో చర్చలను ఆసక్తికరంగా చేయవచ్చు.
3. చర్చల అనంతరం, భాగస్వామ్యాన్ని నిర్వచించకుండా వుంటేనే బావుంటుంది. నిర్దిష్టమైన నిర్వచనం కన్నా ఆలోచన పెంచే అవగాహన ప్రధానం.